# తుదిపలుకు

పాఠక మహాశయులకు,

సంఘమిత్ర కార్యవర్గాన్ని అభినందిస్తూ, ఉత్సాహపరుస్తూ చాలా ఉత్తరములు, ఈ-మెయిల్స్ వచ్చాయి. సంఘమిత్ర పాఠకులకు ధన్యవాదములు తెలుపుతూ, మీ(రు) పత్రికపై అభిప్రాయమును తెలియజేయుట ద్వారా మాకు దిశానిర్దేశమును చేస్తున్నారని భావిస్తాము. మీరు హర్షించే శీర్షికలతో సంఘమిత్రను ప్రచురించడానికి మా శక్తి మేరకు ప్రయత్నం చేస్తున్నాము. పత్రికను ఇంకా చక్కగా తీర్చిదిద్దడానికి సూచనలను ప్రతిపాదించిన పాఠకులకు ధన్యవాదములు.

సంఘమిత్రలోని సమస్యల'తోరణం', చెప్పుకోండి చూద్దాం!, బాలమిత్ర శీర్షికలకు కావలసిన కథలను, ప్రశ్నలను, ఆ శీర్షికలలోని ప్రశ్నలకు సమాధానములు ఉత్సాహముతో పంపిన పాఠకులకు ధన్యవాదములు. మీ బంధువులకు, స్నేహితులకు, **ఇరుగు వారికి,** పొరుగువారికి సంఘమిత్రను గురించి తెలియజేయండి.

ఈ సంచికలోని పద'చదరంగం', సమస్యల'తోరణం', చెప్పుకోండి చూద్దాం! సమాధానములు జూన్ 15 వ తేదీ లోగా ఇ-మెయిల్ ద్వారాగాని, తపాలా (Postal) ఉత్తరము ద్వారా గాని క్రింది నీయబడిన చిరునామాకు పంపగలరు. మీ పిల్లలచేత బాలమిత్ర భాగము చదివించండి. మీరు కూడా ఈ శీర్షికలకు ఏవైనా కథలు, వ్యాసములు, పదచదరంగములు పంపవచ్చు. విజేత అయ్యేందుకు గడువులోపల సమాధానములు పంపవలసి ఉంటుంది. ప్రయత్నించండి మరి. విజయోస్తు!

మన పెద్దలు చెప్పినట్లు 'నూతిలోని నీరు తోడుతున్న కొలది ఊరుతుంటుంది. అలాగే విజ్ఞానముకూడా పంచినకొద్దీ పెరుగుతుంది. ఇక్కడ నష్టపోయేదేమీలేదు.' కావున నలుగురికి ఉపయోగపడుతుందని అనుకునే ఏ విషయమైనా **మాకు** పంపండి. దానిని ఎలా ప్రచురించాలో అది మేము చూసుకుంటాం. మీ రచనలను గాని, వివిధ శీర్షికలను గాని susri@sanghamitra.org <mailto:susri@sanghamitra.org> కి పంపండి.

**గమనిక**: సమాధానములు పంపుటకు ఆఖరు తేదీ **జూన్ 15**.

సంపాదక బృందం.

మా చిరునామా:

Editor, Sanghamitra,
1620 Strecker Ridge Ct.,
Wildwood
MO 63011.

Phone : (314) 395-9516

E-mail : susri@sanghamitra.org
లేదా
ainapura@yahoo.com